06ATP27_06ATP27.qxd 01-10-2025 PM 11:54 Page 1



# ఉరవకొండలో దసరా పండుగ కొనగోళ్ల సందడి..!

**-సంవృద్ధిగా వర్షాలు, జీఎస్టీ పన్నుల తగ్గడంతో ప్రజల్లో ఆనందోత్సాహాలు -కిటకిటలాడిన క్లాక్‌టవర్, తెలుగుతల్లి, వైఎస్ఆర్ విగ్రహం కూడళ్ళు**



క్లాక్‌టవర్, తెలుగుతల్లి విగ్రహం సర్కిల్‌లో పండుగ కొనగోళ్ల సందడి

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

దసరా పండగ కొనగోళ్లతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణం బుధవారం కిటకిటలాడింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహర్నవమి పర్వదినం కావడంతో వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ప్రైవేటు కార్యాలయాల్లో ఆయుధ పూజలు కొనసాగాయి. ఉదయం మొదలు సాయంత్రం వరకు పూజా సామాగ్రి కొనడానికై పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో క్లాక్‌టవర్, తెలుగుతల్లి విగ్రహం, వైఎస్ఆర్ కూడళ్ళతోపాటు, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో సందడి నెలకొంది. పండుగ రోజులు కావడంతో పూలు, మామిడాకులు, కూరగాయలు, పండ్లు, ఫలాల ధరలు అమాంతం పెరిగిపోవడంతో ప్రజలు కొంత ఇబ్బందులు పడ్డారు. అయితే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రేట్లను తగ్గించడంతో నిత్యవసరాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. బట్టలు, రెడిమేడ్ దుస్తుల దుకాణాలు కిటకిటలాడుతూ కనిపించాయి. ఇటీవలి కాలంలో సంవృద్ధిగా వర్షాలు కురవడం, ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన కంది, వేరుశెనగ పంటలు ఏపుగా పెరిగి మంచి దిగుబడులు వచ్చే పరిస్థితులు ఉండగా రబీ పంట కాలంలో పప్పుశెనగ సాగుకు అనువైన పరిస్థితులు ఉండటంతో రైతుల్లో ఆనందోత్సవాలు కనిపిస్తున్నాయి. మహర్నవమి సందర్భంగా సాయంత్రం వివిధ దేవాలయాల్లో అమ్మవార్ల మూలవిరాట్‌లను దుర్గాదేవి, మహిషాసుర మర్ధినిలా ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నా, పెద్ద వాహనాలు, ఇతరత్రా వస్తువులను పూలతో ముస్తాబుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నర్సు సస్పెన్షన్‌ను ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలి

**-కలెక్టర్ ఓ.ఆనంద్‌కు జై భీమ్‌రావ్ భారత్ పార్టీ వినతి**

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆర్.రామప్పనాయక్ తదితరులు

ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు చేసిన నిర్లక్ష్యానికి చిరుద్యోగి అయిన నర్సు ప్రియాంకను సస్పెండ్ చేయడం సరైంది కాదని ఆమె సస్పెన్షన్‌ను ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు జై భీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.రామప్ప నాయక్ విన్నవించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో పార్టీ ఇతర నాయకులతో కలిసి ఈ మేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. జ్వరం, వాంతులతో ఆసుపత్రిలో చేరిన ఐదేళ్ల వయసుగల అహరోన్ కుమార్‌కు సరైన వైద్యం అందించడంలో వైద్యుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. వైద్యుల సూచనల మేరకు పనిచేసే ఒక నర్సును సస్పెండ్ చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ చుట్ట ప్రసాద్, నాయకులు షేక్ మహమ్మద్, గుడిసెల శీన తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామికి కాశీ అలంకారం

**అగళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



దసర శరణ్ణవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మధూడి వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామిని రోజుకోరూపంలో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. అగళి శంకరేశ్వరస్వామి దేవాలయంలో బవసన గుడిలో శంకరేశ్వర స్వామిని పట్టానికి కూర్చోబెట్టి రోజు ఘనంగా పూజలు నినర్వహిస్తున్నారు. వీర భద్రస్వామిని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదే విధంగా శంకరేశ్వరస్వామిని సైతం వివిధ రకాల పూలతో ఆభరణాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆయుధ పూజ కార్యక్రమాన్ని మండలంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. వారు చేసే పనులను బట్టి ఆయుధ పూజ కార్యక్రమాన్ని జరపడం ఆనవాయితీ. మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన ర్యాలీ

**అగళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న తహశీల్దారు జడ్పీటిసి తదితరులు

ఇటీవల కేంద్ర ప్రభుత్వం వ్యవ సాయ వస్తువులపై పరికరాలపై జిఎస్‌టి తగ్గించి రైతులకు భారీ ఊరట కల్పించింది. అగళి మండలం వ్యవసాయ రంగం సంబంధిత రంగాల వ్యవసాయ ఉత్పత్తులపై జిఎస్‌టిపై ప్రభుత్వం తగ్గించడంపై దానిపై అవగాహన లేదని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పురుగు మందులు, ఎరువులు, సూక్ష్మపోషకాలు, జీవ సంబంధమైన పురుగు మందులపై 12 శాతం ఉన్న జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించారు. ట్రాక్టర్ విడిభాగాలను 18 శాతం ఉండగా 5 శాతానికి కుదించారు. పాడి, మత్స్య పశుసంవర్ధకశాఖ ఉత్పత్తులపై 18 శాతం ఉన్న జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించారు. మొత్తం 837 వస్తువులపై ప్రభుత్వం జిఎస్‌టిని తగ్గించిందని వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఉమేష్, తహశీల్దారు సుబ్బారావు, నాయకులు రవికుమార్, రాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు

**అమరాపురం అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో2026 27 ఆర్థిక సంవత్సరం నందు జాతీయ ఉపాధి హామీ పథకం నందు పనుల గుర్తింపు కోసం గ్రామ సభలను ఈనెల 3వతేదీ నుండి ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. 3వ తేదీన అగ్రహారం, ఆలదపల్లి, అమరాపురం, బసవనపల్లి శివరం, తమ్మడే పల్లి, వలస గ్రామ సచివాలయం వద్ద అధికారులు ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 4వ తేదీన హాలుకూరు, హేమావతి, మద్దనకుంట, నిద్ర గట్ట గ్రామ సచివాలయంలో వద్ద ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు గ్రామ కార్యదర్శులు ఉపాధి హామీ శ్రమశక్తి సంఘాల సభ్యులు గ్రామ మహిళా సంఘాల సభ్యులు ఉపాధి హామీ కూలీలు స్థానిక నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

# ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలను సన్మానించిన వాల్మికి ఉద్యోగులు



ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ లను సన్మానిస్తున్న వాల్మీకి ఉద్యోగులు

**మడకశిర అక్టోబర్ 01 ప్రభాతవార్త**

దాదాపు ఆరు దశాబ్దాలుగా వాల్మీకి (బోయల ను) ఎస్టీ జాబితా లోనికి పునరుద్ద రించాల ని రాష్ట్రంలోని వాల్మీ కులు (బోయలు) పోరాటం చేస్తున్న విషయం అంద రికి తెలిసినదే.మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో మడకశిర శాసనసభ్యులు మరియు టీ.టీ.డి. బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు వాల్మీకులను ఎస్టీ జాబితాలోనికి చేర్చాలని ప్రభుత్వాన్ని కోరడం హర్షనీయమని వాల్మీకి ఉద్యోగులు తెలియజేసారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వాల్మీకి ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతోపాటు మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని, తేదేపా రాష్ట్రకార్యదర్శి డాక్టర్శ్రీనివాస్ మూర్తి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి వాల్మీకి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పి. సూర్యనారాయణ, ఎమ్మెల్యే పి.ఏ.రవికుమార్, మాజీ జిల్లా గౌవాధ్య క్షులు పుట్టకామప్ప, మడకశిర తాలూకా అధ్యక్షులు జోగప్ప, జిల్లా కార్యదర్శి మారుతీ,గౌరవ సలహా దారులు ముద్దగిరియప్ప,ఆడిట్ మెంబెర్ ఓబన్న, బి.ఎస్. రామకృష్ణ, లక్ష్మణమూర్తి,సి.పి.రవీంద్ర, సిఆర్ఎస్ డి శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, దేవరాజ్, రిటైర్డ్ సెక్రటరీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి అలంకరణ లో బతుకమ్మ...

**మడకశిర టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త.**



వాసవి యువతి సంఘం మహిళలు అమ్మవారికి బతుకమ్మ ను అలంకరించిన దృశ్యం

మడకశిర పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువై యున్న అమ్మవారి అలంకరణ బతుకమ్మ, బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆర్యవైశ్య వాసవి యువతీ సంఘం వారి ఆధ్వర్యంలో మహిళలు అందరూ కలిసి అమ్మవారి ని బతుకమ్మను తయారు చేసినట్టు వాసవి యువతి సంఘం మహిళలు తెలిపారు. అమ్మవారి అలంకరణలో అందంగా బతుకమ్మ తయారు చేశారు. అనంతరం కాలనీలో ఆడపడుచులందరూ బతుకమ్మలు ఆడి బతుకమ్మ. బోనాలు ఉత్సవాలను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.అమ్మవారి ఆలయ సన్నిధిలో, తొమ్మిది రోజుల పండుగలో భాగంగా దివ్యమైన అమ్మవారి రూపంలో బతుకమ్మను కళాత్మకంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి యువతి సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుధాల పూజ



పూలతో ముస్తాబైన వాహనాలు

**బత్తలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

విజయదశమి పండుగకు ముందురోజు నిర్వహించే ఆయుధ పూజను మండల వాసులు ఘనంగా. జరుపుకున్నారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ కుల వృత్తులకు సంబంధించిన ఆయుధాలకు, వాహనాలను ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు జరిపారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లోనూ ఆయుధ పూజ నిర్వహించారు. ట్రాన్స్‌కో కార్యాలయంలోనూ, పోలీస్ స్టేషన్లోనూ ఆయుద పూజ నిర్వహించారు. ఆయా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేకపూజలుచేశారు. మండల కేంద్ర మైన బత్తలపల్లిలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

## శుక్రవారం నుండి శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

**బత్తలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని గంటాపురం గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రూ.1.20కోట్లు వెచ్చించి నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు 3వ తేదీ శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం గ్రామపెద్దలు విలేకర్లతో మాట్లాడుతూ రూ.30లక్షలు వెచ్చించి 3వ తేదీ శుక్రవారం నుంచి 5వ తేదీ ఆదివారం వరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయన్నారు. 3వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీగణపతి పూజ, స్వస్తి వాచనము, పంచగవ్య మేళన ప్రాక్షణ. బత్విగ్వరనము, యాగశాల ప్రవేశము, కలశస్థాపన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ట దీక్షా హోమము, జలాదివాసము, జపపారాయణములు, మూలమంత్ర జపము, మహామంగళ నీరాజనము ఉంటుందన్నారు. 4వ తేదీ శనివారం ఉదయం ప్రాతఃకాల పూజ, శ్రీగణపతి నవగ్రహ సహిత, మూల మంత్రహోమములు. శ్రీ సుందరకాండ పారాయణము. ధ్వజప్రతిష్ట, సాయంత్రం మూల విగ్రహములు గ్రామోత్సవం. శివర కలశస్థాపన, శయ్యాది వాస దాన్యాది వాసములు, దీక్షాహోమము, వేద స్వస్తి మహామంగళ నీరాజనము 5వ తేదీ ఆదివారం యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ఠా హోమము, ప్రాణప్రతిష్ఠ కక్షాగ్ని జ్వాలమహాపూర్ణాహుతి. శ్రీసీతారామచంద్ర కళ్యాణము, మహా మంగళము నీరాజనము, అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. కావున భక్తులు విరివిగా హోమాలలో పాల్గొని శ్రీసీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులు కావాలనని కోరారు.

## మూడో విడత భూముల రీ సర్వే చెప్పడుతున్నాం-తాసిల్దార్ భాస్కర్ రెడ్డి

**తాడిమర్రి అక్టోబర్ 1, (ప్రభాతవార్త)**




రీ సర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ఈనెల 3,వ తేదీ నుండి పెద్ద కోట్ల గ్రామ రెవెన్యూ పరిధిలో మూడవ విడత భూముల రిసర్వే నిర్వహించడం జరుగుతుందని తాహసిల్దార్ భాస్కర్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమానికి హాజరయ్యే సిబ్బందికి సంబంధిత రైతులు అందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్లకొండయ్య పల్లి సర్పంచ్ రామన్న, మాజీ సర్పంచ్ సంజీవ్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

**మడకశిర టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త**



వృద్ధులకు పెన్షన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్. రాజు అన్నారు. బుధవారం మడకశిర పట్టణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. పెన్షన్ల ఇళ్లకు ఎమ్మెల్యే స్వయం గావెళ్లి, వారిని ఆప్యాయంగాపలకరించి, వారియోగక్షేమాలు అడిగి తెలుసుకు ని వారికి పెన్షన్లను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని పెన్షనర్లకు తెలిపారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా మడకశిర పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, సీనియర్ నాయకులు మాధవరాజు,ఓబులేసు, కౌన్సిలర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువలో జారిపడి వ్యక్తిగల్లంతు

**వజ్రకరూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త**



గల్లంతైన వ్యక్తి రామాంజనేయులు (66)

మండలంలోని కొనకొండ్ల గ్రామానికి చెందిన రామాంజనే యులు (66) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు హంద్రీనీవా కాలువలో జారిపడి గల్లంతైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేర కు... రామాంజనేయు లు చాయపురం గ్రామానికి చెందిన పట్టాభి రాముడు అనే రైతు పొలంలో వ్యవసాయ కూలిగా పనిచేస్తున్నాడు. ఆయుధ పూజ సందర్భంగా పొలంలోని విద్యుత్ మోటారుకు పూజ చేసి వస్తానని కుటుంబ సభ్యులకు తెలిపి ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ఇంటి నుండి పొలానికి బయలుదేరాడు. పొలంలో విద్యుత్ మోటారు పనిచేయకపోవడంతో మెకానిక్ ని పిలిపించి దానిని మరమ్మత్తులు చేయడానికి హంద్రీనీవా కాలువ నుండి పైకి తీసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి గల్లంతయ్యాడు. స్థానిక రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నీటిలో వెతికే ప్రయత్నం చేసిన జాడ కనిపించలేదు. 100 కు సమాచారం ఇచ్చి ఫైర్ సిబ్బంది సహకారంతో నీటిలో వెతికించిన గల్లంతైన వ్యక్తి జాడ కనిపించలేదు. వజ్రకరూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపు పై రైతులు ట్రాక్టర్‌ల ర్యాలీ



జీఎస్టీ తగ్గింపు పై రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు అక్టోబర్ 1 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 తేదీ నుంచి పేద మధ్యతరగతి ప్రజలకు రైతులకు అందరికీ యోగ్యకరమైన జిఎస్టి తగ్గించడంలో వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్ బాబు తెలిపారుకొత్తచెరువు మండల పరిధి బండ్లపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో వ్యవసాయ శాఖ తరపున సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఏవో సతీష్ కుమార్ ఆధ్వర్యంలో . నిర్వహించారు సూపర్ సేవింగ్స్ ను కల్పించిన కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞత లు తెలుపుతూ రైతులు ట్రాక్టర్‌తో ర్యాలీనిర్వహించారు వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలు పనిముట్లు తదితర వస్తువుల ట్రాక్టర్ బిందు సేద్య పరికరాలు బయో పెస్టిసైడ్స్ పై ఏడు శాతం వరకు జిఎస్టి తగ్గించడం, సేవింగ్స్ అవుతుందని రైతులకు వివరించారు అలాగే ట్రాక్టర్లతో ర్యాలీ మరియు జీఎస్టీ సూపర్ సేవింగ్స్ యొక్క కరపత్రాలు రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ్లపల్లి రెవిన్యూ గ్రామ రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది చిట్టిబాబు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో వాల్మీకుల వాణి వినిపించిన ఎమ్మెస్సార్

**అమరాపురం అక్టోబర్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర అసెంబ్లీలో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గళం వినిపించడం పట్ల అమలాపురం వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు హరీష్ కుమార్ మరియు వాల్మీకి సోదరులు మడకశిర ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమీప కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నట్లు, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా నిరుపేదరికంతో కొట్టుమిట్టాడుతున్న వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరడం పట్ల వాల్మీకి సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సొంత ఊరిలో...పింఛన్లు పంపిణీ చేసిన నిమ్మల

**గోరంట్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటరమణపల్లి పంచాయతీ పరిధిలోని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప స్వగ్రామమైన పెరుమాళ్లపల్లిలో బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులకు ప్రతినెలా ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను వారికి అందజేస్తూ మారుమూల గ్రామాల్లో సైతం వృద్ధులకు పెన్షన్ల సొమ్ము సకాలంలో అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప

## మున్సిపల్ కార్యాలయంలో ఆయుధ పూజ



ఆయుధ పూజ చేస్తున్న దృశ్యం

**గుంతకల్లు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మున్సిపల్ కార్యాలయంలోని కమీషనర్ చాంబర్‌లో బుధవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, టిడిపిమండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, చైర్‌పర్సన్ భవాని, కమీషనర్ నయీమ్‌అహ్మద్, ఆర్డీఓ శ్రీనివాస్, అసిస్టెంట్‌కమీషనర్ లక్ష్మీదేవి, ఎంఈ ఇంతియాజ్‌అలీ, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కూటమి ప్రభుత్వానికే సాధ్యం

**నూతన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన కాలవ రాయదుర్గం ప్రాంత ప్రతిష్ట గౌరవాన్ని పెంచండి**



సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం అక్టోబర్ 01 ప్రభాత వార్త**

రాయదుర్గ ప్రాంత ప్రతిష్ట, గౌరవాన్ని మరింత పెంచేలా నూతన ఉపాధ్యాయులు చక్కగా పనిచేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గంలోని హటకేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన “2025 డీఎస్సీలో ప్రతిభ కనబరిచి ఎంపికైన నూతన ఉపాధ్యాయుల అభినందన సభలో” ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతం నుండి 54 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. తమ ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏ ప్రాంతంలో పనిచేసినా ఆయా గ్రామాల ప్రజల మన్ననలు అందుకునేలా పని చేయాలన్నారు. ప్రస్తుత డీఎస్సీలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా 752 మంది ఉపాధ్యాయులుగా నియామకాలు అందుకున్నారన్నారు. అందులో రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోనే 54 మంది ఎంపిక కావడం చాలా ఆనందాన్నిస్తోందన్నారు. డీఎస్సీ కి ముందు అర్హులైన డీఎస్సీ అభ్యర్థులకు రాయదుర్గం పట్టణంలో 100 రోజుల పాటు ఉచిత ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు మెగా డీఎస్సీ పోటీ పరీక్షకు తర్ఫీదు పొందేందుకు నిపుణులచే రూపొందింపబడ్డ ప్రత్యేక మెటీరియల్ కూడా అందించడం జరిగిందని గుర్తు చేశారు. తాను నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వారిలో 28 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. శిక్షణ తరగతులు అద్భుతంగా నిర్వహించడానికి సహకరించిన వారందరినీ కాలవ పేరుపేరునా అభినందించారు. ప్రస్తుత డీఎస్సీలో ఎంపిక కాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం తీసుకున్న శిక్షణ వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలియచేశారు. భవిష్యత్తు డీఎస్సీ పరీక్షలకు హాజరయ్య వారికి కూడా మరింత మెరుగైన స్థాయిలో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇది ఒక రకంగా తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. సాధారణంగా యూనివర్సిటీ లాంటి క్యాంపస్లో 200 300 మంది కలిసి పోటీ పరీక్షలకు సిద్ధమైనప్పుడు ఇందులో ఏ ఒకరిద్దరికి గ్రూప్ 3 గ్రూప్ 2 లాంటి పోస్టులు దక్కితేనే ఎంతో ఆనందిస్తారన్నారు. అలాంటిది వెనుకబడ్డ ప్రాంతానికి చెందిన 54 మంది ఒకే డీఎస్సీలో ఎంపిక కావడం తనకు చాలా ఆనందం కలిగిస్తుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం 316 ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రస్తుత డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న ఖాళీల్లో తమ నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించగా... వారు సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో జిల్లా కలెక్టర్లను కూడా కలసి ఎక్కువ ఖాళీలు భర్తీ చేసేలా చూడాలని కోరనున్నట్లు కాలవ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, గాజుల వెంకటేశులు,తంకశాల హనుమంతు, పురుషోత్తం, బండి చిన్న, లోకేష్, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**దసరా సందర్భంగా ఎమ్మెల్యే సహాయానికి పేదలు ఫిదా**



నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం,అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కారణంగా పాత బస్టాండ్ లో నిర్వహిస్తున్న చిన్న చిన్న దుకాణాలు తొలగించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గత ఆరు మాసాలుగా వ్యాపారాలు చే ఇబ్బందులకుసుకోలేక చిన్ని చిన్న దుకాణాల నిర్వహకులు కుటుంబ పోషణకు సరైన ఆదాయం లేక తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో పాత బస్టాండ్ లో అండర్ డ్రైనేజీ నిర్మాణాల కారణంగా తాత్కాలిక ఉపాధి కోల్పోయిన చిల్లర వ్యాపారులకు దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఆలోచనతో స్థానిక ఎమ్మెల్యే అనిలినేని సురేంద్రబాబు సొంత నిధులతో ఆ చిల్లర వ్యాపారులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఒకవైపు కళ్యాణదుర్గం అభివృద్ధి సాగుతుంటే, రోడ్లపై ప్రవహించే డ్రైనేజీ నీటికి శాశ్వత పరిష్కారంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించడం అభివృద్ధిలో భాగమైన పాత బస్టాండులో వ్యాపారాలు ఉన్నవారికి ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురైంది. అయితే జరుగుతున్న అభివృద్ధి కొందరు పేదల జీవనానికి కష్టం కలిగిస్తే ఆ కష్టాన్ని ప్రజాప్రతినిధిగా గుర్తించి తన బాధ్యతగా భావించి సొంత నిధులతో ఆ పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందచేయడం ఆ పేద కుటుంబాలలో సంతోషాన్ని నింపింది. ఎమ్మెల్యేగా తమ కష్టాన్ని గుర్తించి సహాయం చేయడం గొప్పతనానికి నిదర్శనం అని ఆ పేద వర్గాలు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలపడం గమనార్కం. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, మాజీ సర్పంచ్ రామాంజనేయులు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి పట్ల అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టి ద్వారా ప్రజానీకానికి ధరలు తగ్గుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియా, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరాముడు తదితరులు పేర్కొన్నారు. బుధవారం సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, వ్యవసాయ, విద్య, వ్యాపార రంగాలలో గణనీయంగా పన్నుల భారం తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి, గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈ హేమచంద్ర, మెప్మా సిఓ చంద్రశేఖర్, చికెన్ శీనా, డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణ, మహమ్మద్‌షఫీ, సుంకన్న, పవన్‌కుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 01-10-2025 PM 10:50 Page 1



# మడకశిర ప్రజలకు రూ.21.03లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**67మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు**

మడకశిర టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త


లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర నియోజకవర్గానికి చెందిన 67మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందజేశారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.21,03,715 విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు .మాట్లాడుతూ :కూటమి ప్రభుత్వ పాలనలో పేదప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధిని అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించే ఘనత కూటమి ప్రభుత్వానిదే. వైసీపీ పాలనలో సీఎంఆర్ఎఫ్ విధానాన్ని జగన్మోహన్ రెడ్డి అటకెక్కించాడు. పేద ప్రజలు వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పేదవారి ఆరోగ్యాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. కానీ నేడు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదవారి సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్త ర్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఆయుధ పూజలు

**-యంత్రాలు, వాహనాలు, ఇరత్రా వస్తువులకు పూజలు**

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం మహర్నవమి బుధవారం ఆయుధ పూజలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల్లో యంత్రాలు, వాహనాలు, ఇతరత్రా వస్తువులను ప్రత్యేకంగా అలంకరించి అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్టీసీ డిపో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వాసుపత్రిలో వేద పండిదుల మంత్రోశ్చరణల మధ్య ఆయుధ పూజ కొనసాగింది.


ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఆయుధ పూజ దృశ్యం

## ఉరవకొండలో ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

**-ఆర్.జె.ఇ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్, నిత్యవసరాలు, స్వీట్ల పంపిణీ**



వృద్ధులకు నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల ఆర్.జె.ఇ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో బుధవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఆశ్రమ నిర్వాహకులు, ఫాస్టర్ ఫాస్టర్ జగదీష్, ఫాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, టీడీపీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టడంతోపాటు పలువురు వృద్ధులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా చూసుకోవాలని వృద్ధాప్యంలో వారిని అనాథాశ్రమాల్లో విడిచి వారిని మానసిక క్షోభకు గురి చేయవద్దని సూచించారు. ఇంట్లో తల్లిదండ్రులే లేకపోతే మనకు మంచి చెడు చెప్పేవారు ఎవరుంటారో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఈ సందర ్భంగా మేజర్ గ్రామ పంచాయతీ కారదర్శి ఎ.గౌస్‌సాహెబ్ వృద్ధాశ్రమానికి 5వేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సహాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రలకు దుస్తుల పంపిణీ

అగళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త


దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి సచివాలయం పరిధిలో పని చేసే క్లాప్ మిత్రులు వీధులు శుభ్రం చేయడానికి పడుతున్న కష్టాలను చూసి రామాపురం గ్రామానికి చెందిన భాస్కర్ తెలుగుదేశం పార్టీ తరుపున నాయకులు రామకృష్ణప్ప ఆధ్వర్యంలో క్లాప్ మిత్రలకు దుస్తులతోపాటు స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఉదయం లేచిందే, ఇంట ఇంటికీ వెళ్లి చెత్తా చెదారాన్ని సేకరించి సంపద తయారీ కేంద్రానికి తీసుకెళ్తారని అందుకు వారికి బట్టలతో సన్మానించినట్లు భాస్కర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డుడైరెక్టర్ శివరాములు, తెలుగు దేశంపార్టీనాయకులు శౌకతలి, రామకృష్ణప్ప, కార్యదర్శి రంగనాథ్ ఉన్నారు.

## పండుగవేళ పెన్షన్ పంపిణీతో పండుగ

అగళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త


పెన్షన్ పంపిణీ చేస్తున్న జడ్పిటిసి ఉమేష్

తెలవారకనే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం పెన్షన్ పంపిణీ చేస్తోందని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. గత వైసిపి హయాంలో ఎంయ్య రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒకే సారి 3 నుంచి 4 వేలకు పెంచడంతోపాటు, మూడు నెలల పెన్షన్ సైతం పేదలకు అందించారని, వృద్ధులు, అంగవైకల్యులు, ఒంటరి మహిళలు, వైదవ్యులు, సంతోషంగా పెన్షన్ తీసుకుని పండగ చేసుకుంటున్నారని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ దొడ్డే గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో మహర్నవమి పర్వదిన వేడుకలు

**- మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చిన అమ్మవార్లు - కొనసాగిన ప్రత్యేక పూజలు-కిటకిటలాడిన ఆలయాలు**






వీరలక్ష్మిగా దర్శనమిచ్చిన పెన్నహోబిళం ఉద్భవలక్ష్మి అమ్మవారు, మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు,ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు, రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన వెలిగొండ భగళాముఖి అమ్మవారు, కాత్యాయినిగా దర్శనమిచ్చిన ఈశ్వరమ్మ అమ్మవారు

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

సెప్టెంబర్ 22వ తేది నుండి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ ఆలయాల్లో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వయుజ మాసం మహర్నవమి పర్వదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో స్వయంభూవుగా వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు వీరలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని దుర్గాభవాని అమ్మవారు, ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవార్లు మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చారు. ఈశ్వరమ్మ ఆలయంలో అమ్మవారు కాత్యాయనిగా, మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలోని భగళాముఖి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉదయం మొదలు వివిధ ఆలయాల్లో అమ్మవార్లకు పంచామృతాభిషేకం, లలిత సహస్రనామాలు, చండీపారాయణం, దుర్గా హోమం, దేవిభాగవత పారాయణం, అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# మహిషాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు




బత్తలపల్లి కొల్లాపురమ్మ ఆలయంలో అలంకరణలో అమ్మవారు, మహిషాసుర మర్ధిని రూపంలో అమ్మవారి విగ్రహం ,శివాలయంలో మహిషాసుర మర్ధినిగా లలితా త్రిపుర సుందరీదేవి

బత్తలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను పురష్కరించుకొని పదవ రోజు బుధవారం మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫ్రెండ్స్ లెవన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు, శ్రీలలిత త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలోనూ, కొల్లాపురమ్మ, బళ్లారి దుర్గమ్మ, సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వరక్షేత్రంలోని మహంకాళీమాత ఆలయాల్లోనూ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భజన బృందాలచే భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆలయాలన్నీ విద్యుత్కాంతులతో మెరిసి పోతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటి సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో ప్రజలకు మెరుగైన సంక్షేమం అందుతోంది

**ఏపీ అర్బన్ ఫైనాన్సు డైరెక్టర్ విజయకుమార్**

బత్తలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త


లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్ కుమార్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు మెరుగైన అభివృద్ధితోపాటు సంక్షేమం అందుతుందని ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మాల్యవంతం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విజనరీ ముఖ్యమంత్రిగానే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, అందుకు ముఖ్యమంత్రి కారణమన్నారు. పేదలకు మెరుగైన సంక్షేమం అందించడంలో చంద్రబాబు సాటి ఎవరూ రారన్నారు. అనంతరం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పరేష్, వెంకట్‌నారాయణ, రాము,లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## రెవిన్యూ కార్యాలయంలో ఆయుధ పూజ నిర్వహించిన తాసిల్దార్

కనేకల్లు అక్టోబర్ 01 ప్రభాతవార్త


ఆయుధ పూజ నిర్వహిస్తున్న తహసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు దసరా పండుగ సందర్భంగా బుధవారం తాసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు.పూజ అనంతరం ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా తాసిల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ దసరా పండగ లో భాగంగా ఆయుధ పూజకు ఎంతో చరిత్ర ఉందని తెలిపారు. పాండవులు అరణ్యవాసం పోతూ తమ విల్లు తదితర ఆయుధాలను సెమి అనగా జమ్మి చెట్టుపై భద్రపరిచి వెళ్లారని తెలిపారు. తిరిగి వచ్చి ఆయుధ పూజ నిర్వహించి తమ ఆయుధాలను చేపట్టి యుద్ధంలో విజయం పొందారని చరిత్ర చెబుతుందన్నారు. మనము ఏ పని అయితే నిర్వహిస్తున్నాము ఆ పనికి సంబంధించిన ఏ పనిముట్టైనా మనకి ఆయుధాలతో సమానము అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ వీఆర్వో పవన్ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు దసరా కానుకలను అందించిన ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త.

మడకశిర పట్టణ పరిధిలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు దసరా పండుగ సందర్భంగా జర్నలిస్టులకు కానుకలను స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల చేతుల మీదుగా అందజేశారు.దసరా కానుకగా జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను అందించారు. జర్నలిస్టులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జర్నలిస్టులందరూ ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.


జర్నలిస్టులకు దసరా పండుగ సందర్భంగా కానుకలు అందజేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దారు అనిల్‌కుమార్

బెలుగుప్ప, అక్టోబర్ 1 ప్రభాతవార్త


ఆరోగ్య కేంద్రంలో పని చేసే సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో అకస్మాత్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహశీల్దారు అనిల్‌కుమార్ తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా 18 మంది విధులు నిర్వహిస్తున్న హాజరు పట్టికలో ఆరు మంది మాత్రమే పని చేస్తున్నారని మిగతా వారు ఎక్కడికి వెళ్లారని వారిని అడిగారు. ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ డాక్టర్లు స్ట్రైక్‌లో వెళ్లారని, వారి స్థానంలో డాక్టర్ అభిలాష్‌ను నియమించారు. బుధవారం రోజు ఆయన సైతం హాజరు కాలేదు, దీంతో తహశీల్దారు మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రంలో పని చేసే అధికారులు తప్పనిసరిగా రోజు వృత్తి నిమిత్తం సకాలంలో పని చేయాలని లేనిచో పై అధికారులకు జిల్లా అధికారులకు వీరి మీద ఫిర్యాదు చేస్తామని వారికి తెలిపారు. అనంతరం వచ్చిన రోగులకు పరీక్షించి చికిత్స అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మధుసూధన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక

గుడిబండ అక్టోబర్ 1 ప్రభాతవార్త


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 19 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 202425 సంవత్సరానికి సంబంధించి మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, పింఛన్లు తదితర పనులపై గత వారం రోజులుగా క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీ వివరాలను అధికారులు వెల్లడించారు.ఈ క్రమంలో దాదాపు లక్షా యాభై ఐదు వేల రూపాయలు దుర్వినియోగమైనట్లు అధికారులు గుర్తించారు.ఈ కార్యక్రమంలో ఎపిడి శివానంద నాయక్,రమేష్ బాబు,ఎపిసి లోకేశ్వర్, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, ఎస్ఆర్పి భాస్కర్,ఎంపిడిఓ కేశవరెడ్డి,ఎపిఒ జగదీష్ సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప,తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప తదితర అధికారులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు జీవన భరోసానే...ఎన్టీఆర్ పెన్షన్లు

**-పాల్గొన్న రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి**

గోరంట్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త


పెన్షన్లు పంపిణీ చేస్తున్న స్టేట్ డైరెక్టర్, మాజీ ఎంపిపి

గోరంట్ల మేజర్ గ్రామపంచాయతీలో రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకు సోమశేఖర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లనగదును పంపిణీచేశారు. ఈసందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావు లేకుండా తెల్లవారుజామునే ప్రతినెలా ఒకటో తేదీన అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్ల సొమ్ము గుమ్మం వద్దకే వస్తోందని ఇది కూటమి ప్రభుత్వం పేదప్రజలకు అందిస్తున్న సేవలు అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుమెంబర్లు లక్ష్మి నాగరాజు,రామ చంద్ర, తెలుగుదేశంపార్టీ నాయకులు బొబ్బిలి రామమోహన్, వెంకటాచలం, శ్రీనివాస్‌నాయక్, గుంటిపల్లి చంద్రశేఖర్,రంగప్ప, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ

పుట్టపర్తి, అక్టోబర్ 01, ప్రభాతవార్త


ఆయుధపూజ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు దృశ్యం

దసరా పర్వదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు దుర్గా దేవికి, పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దంపతుల చేతులమీదుగా బుధవారం ప్రత్యేకఆయుధపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి మరియు మీడియా ప్రతినిధులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించారు. పోలీసు ఆయుధాగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు. దుర్గాదేవి చిత్రపటానికి, పోలీసు ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు పూజలు చేశారు.విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అందరికి విజయం చేకూర్చాలని సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పీ విజయకుమార్, ఏఆర్‌డిఎస్‌పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్పీ సిసి చిరంజీవి, ఆర్ ఐ లు వలి, మహేష్, రవికుమార్, సిఐలు సురేష్, నరేందర్ రెడ్డి, శివాంజనేయులు,మారుతి శంకర్, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు

## మారెమ్మ గుడిలో శరన్నవరాత్రి వేడుకలు

**-దాతల సాయంతో అన్నదానం...ఘన సన్మానం**

గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త


దాతలను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

పట్టణ సమీపంలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామ వద్ద గల మారెమ్మ ఆలయం ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం దాతల సాయంతో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన అన్నసంతర్పణ దాతలు కొమ్మూరి మోహన్‌రెడ్డి, నిర్మలమ్మ, నాగన్న, నాగమ్మ, సోమశేఖర్, నాగవేణిల ఆర్థిక సాయంతో ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఆలయం ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ట్రస్ట్ చైర్మన్ దేవిస్వామి దాతలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వంటలు... చిన్నారులకు ఎంతో ఉపయోగం

**-గుత్తివారిపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు**

**-సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు**

గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


సెంటర్‌లో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

సోమందేవపల్లి ప్రాజెక్ట్ సిడిపిఒ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు గోరంట్ల మండలం బూదిలి సెక్టార్‌లోని గుత్తివారిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చిరు ధాన్యాలతో చేసిన వంటలు తినటం వలన కలిగే ప్రయోజనాల గురించి సూపర్‌వైజర్ మంజుల అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఆకుకూరలు, కూరగాయలు, పాలు తీసుకోవాలని తెలియచేశారు. అంగన్‌వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతం ప్రతి రోజు బిడ్డకు తినిపించాలని ఇందులో అధిక మోతాదులో పోషకాలు ఉంటాయని ప్రతి రోజు ఒక గుడ్డు తినిపించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, లబ్ధిదారులు, గ్రామప్రజలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాచన్నపల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని వానవోలు పంచాయితీ బాచన్నపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన కానవచ్చింది. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సింగిల్ విండో అధ్యక్షులు రమణ, మాజీ సర్పంచు ఈడిగ ఆంజనేయులు తదితరుల నేతృతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వైద్య శిబిరం వద్ద అంగన్‌వాడి కార్యకర్తలచే పౌష్టికాహార స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పెద్దఎత్తున గ్రామస్తులు వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, నారాయణ, భాస్కర్, శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో మొరాయిస్తున్న కంప్యూటర్లు

గుత్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని సిపిఐ కాలనీ సమీపంలో ఉన్న 3వవార్డ్ సచివాలయంలో గత కొన్ని రోజులుగా కంప్యూటర్లు పనిచేయడం లేదు. సచివాలయంలో ఉన్న రెండు కంప్యూటర్లు, ప్రింటర్ పని చేయకపోవడంతో ప్రజాసేవలు స్తంభించిపోయాయి. ఫలితంగా ప్రజలు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు సచివాలయ సిబ్బంది మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు.

